అనుసరించటం అని దీనినే అంటారు. బ్రహ్మాబాబా కమలాసనధారిగా అయ్యారు అందువలనే నెంబర్‌వన్‌గా, బాబాకి ప్రియంగా అయ్యారు మరియు బ్రాహ్మణులకి ప్రియంగా అయ్యారు. వ్యక్త రూపంలో కావచ్చు లేదా ఇప్పుడు అవ్యక్త రూపంలోనైనా కావచ్చు. ఇప్పుడు కూడా ప్రతి ఒక్క బ్రాహ్మణుల మనస్సు నుండి ఏ మాట వస్తుంది? మా బ్రహ్మాబాబా! మేము సాకారంలో బాబాని చూడలేదు అని అనుభవం చేసుకోరు. నయనాలతో చూడకపోయినా కానీ మనస్సుతో చూశారు, బుద్ధి యొక్క దివ్యనేత్రాల ద్వారా చూశారు, అనుభవం చేసుకున్నారు. అందువలనే ప్రతి బ్రాహ్మణాత్మ మనస్సుతో నా బ్రహ్మాబాబా అని అంటారు. ఇది ప్రియమైన స్థితికి గుర్తు. నాలుగు రకాలైన అతీతస్థితి విశ్వానికి ప్రియంగా చేసింది. ఇదేవిధంగా నాలుగు రకాలుగా అతీతంగా మరియు సర్వులకి ప్రియంగా అవ్వండి.

**నలువైపుల ఉన్న కమలాసనధారులకి, అతీతం మరియు బాబాకి ప్రియమైన పిల్లలకు, సదా మాయాజీత్, ప్రకృతి జీత్ విశేషాత్మలకు, సదా తండ్రిని అనుసరించేవారికి, నమ్మకధారి పిల్లలకు బాప్‌దాదా యొక్క స్నేహ సంపన్న ప్రియస్మృతులు మరియు నమస్తే.**

## తనువు, మనస్సు, ధనం మరియు సంబంధం యొక్క శక్తి.....29-10-87

**సదా ఆరోగ్య భవ! అనే వరదానాన్ని ఇచ్చేవారు, సర్వశక్తివంతుడు అయిన శివబాబా తన పిల్లలతో అన్నారు –**

ఈరోజు సర్వశక్తివంతుడు అయిన బాబా తన యొక్క శక్తిశాలి పిల్లలను చూస్తున్నారు. ప్రతి ఒక్క బ్రాహ్మణాత్మ శక్తిశాలి అయ్యారు కానీ నెంబరువారీ. సర్వశక్తులు అనేవి తండ్రి యొక్క వారసత్వం లేదా వరదాత యొక్క వరదానం. తండ్రి మరియు వరదాత రెండు సంబంధాల ద్వారా ప్రతి ఒక్క బిడ్డకి ఈ శ్రేష్ఠ ప్రాప్తి జన్మతోనే లభిస్తుంది. జన్మతోనే బాబా సర్వశక్తులకు అధికారిగా అనగా జన్మసిద్ధ అధికారానికి అధికారిగా తయారు చేస్తారు కానీ పిల్లల నుండి సర్వశక్తుల యొక్క యజమానిగా తయారు చేస్తారు. వెనువెంట వరదాత అనే సంబంధం ద్వారా సర్వశక్తిభవ! అనే వరదానాన్ని ఇస్తున్నారు. పిల్లలందరికీ ఒకని ద్వారా ఒకే విధంగా డబల్ అధికారం లభిస్తుంది కానీ ధారణ చేసే శక్తి నెంబరువారీగా తయారు చేస్తుంది. బాబా అందరినీ మరియు సదా శక్తిశాలిగా తయారుచేస్తున్నారు కానీ పిల్లలే శక్తిననుసరించి తయారవుతున్నారు. లౌకిక జీవితంలో లేదా అలౌకిక జీవితంలో సఫలతకు ఆధారం – శక్తులే. ఎంతగా శక్తులు ఉంటాయో అంతగా సఫలత ఉంటుంది.ముఖ్య శక్తులు – తనువు, మనస్సు, ధనం మరియు సంబంధం. నాలుగు అవసరమే. ఒకవేళ నాల్గింటిలో ఏ శక్తి తక్కువగా ఉన్న కానీ జీవితంలో సదా మరియు సర్వసఫలతలు లభించవు. అలౌకిక జీవితంలో కూడా నాలుగు శక్తులు అవసరం. ఈ అలౌకిక జీవితంలో ఆత్మ మరియు ప్రకృతి రెండింటి ఆరోగ్యం అవసరం. ఆత్మ ఆరోగ్యంగా ఉంటే తనువు యొక్క కర్మలఖాతా లేదా రోగం శూలం నుండి ముల్లుగా అయిపోతుంది. మరియు

Created by Universal Document Converter

స్వస్థితి ద్వారా స్వస్థతను అనుభవం చేసుకుంటారు. వారి ముఖంలో మరియు ముఖకవళికల్లో రోగం యొక్క కష్టం యొక్క గుర్తులు కూడా కనిపించవు. నోటి ద్వారా ఏప్పుడూ రోగాన్ని వర్ణించరు. కర్మభోగం యొక్క వర్ణనకు బదులు కర్మయోగి స్థితిని వర్ణిస్తారు.ఎందుకంటే రోగం యొక్క వర్ణన కూడా రోగం యొక్క వృద్ధికి కారణమవుతుంది. వారు ఎప్పుడూ కూడా రోగం యొక్క కష్టాన్ని అనుభవం చేసుకోరు మరియు ఇతరులకు తమ కష్టాన్ని వినిపించి కష్టం యొక్క అలను వ్యాపింపచేయరు.పరివర్తనా శక్తి ద్వారా కష్టాన్ని సంతుష్టతలోకి పరివర్తన చేసుకుని సంతుష్టంగా ఇతరులకు కూడా సంతుష్టత యొక్క అలను వ్యాపింపచేస్తారు.అంటే మాస్టర్ సర్వశక్తివంతులై శక్తుల యొక్క వరదానంతో సమయానుసారంగా సహనశక్తి మరియు ఇముడ్చుకునే శక్తిని ప్రయోగిస్తారు. మరియు సమయానుసారంగా శక్తుల యొక్క వరదానాన్ని లేదా వారసత్వాన్ని కార్యంలోనికి తీసుకువస్తారు. ఇదే వారికి వరదానం, లేదా ఆశీర్వాదం. ఇదే వారికి మందువలె పనిచేస్తుంది. ఎందుకంటే సర్వశక్తి వంతుడైన బాబా ద్వారా ఏవైతే సర్వ శక్తులు ప్రాప్తించాయో, అవి ఎటువంటి పరిస్థితి మరియు ఎటువంటి సమయమో, మరియు ఏ విధి ద్వారా కార్యంలోనికి వినియోగించాలో, ఆ విధమైన రూపం ద్వారానే మీకు ఆ శక్తులు సహయోగి అవుతాయి. ఈ శక్తులను లేదా, ప్రభువు యొక్క వరదానాన్ని ఏ రూపంలోనికి కావాలంటే ఆ రూపంలోనికి దానం చేయగలరు. ఇప్పుడిప్పుడే శీతలత యొక్క రూపంలో మరియు ఇప్పుడిప్పుడే కాల్చే రూపంలో, అనగా నీటి యొక్క చల్లదనాన్ని అనుభవం చేయిస్తాయి. మరియు అగ్ని వలె కాల్చే గుణాన్ని అనుభవం చేయిస్తాయి, మరియు మందువలె కూడా పనిచేస్తాయి. శక్తి శాలీగా తయారుచేసే లేహ్యంవలె పనిచేస్తాయి. కానీ వీటిని సమయానుసారంగా కార్యంలో ఉపయోగింగల అధికారిగా అవ్వండి, అంతే. మాస్టర్ సర్వ శక్తి వంతులైన మీకు ఈ సర్వ శక్తులు సేవాధారులు. ఎప్పుడు దేనిని ఆజ్ఞాపిస్తే అది చిత్తం ప్రభూ! అంటూ సహయోగి అవుతుంది. కానీ వాటి ద్వారా సేవలను పొందేవారు కూడా నేర్పరితనం కలిగి ఉండాలి. ఈ విధంగా ఆత్మిక శక్తి ద్వారా తనువు యొక్క శక్తిని కూడా అనుభవం చేసుకోగలరు. అంటే ఆరోగ్యంగా ఉన్నట్లు అనుభవం చేసుకోగలరు.

ఈ అలౌకిక బ్రాహ్మణ జీవితమే సదా ఆరోగ్యవంత జీవితం. వరదాత నుండి సదా ఆరోగ్యభవ అనే వరదానం లభించింది. బాప్‌దాదా చూస్తున్నారు. కొంత మంది పిల్లలు ప్రాప్తించిన వరదానాలను సమయానికి కార్యంలో ఉపయోగించి లాభం పొందడం లేదు. లేదా శక్తులు అనగా సేవా ధారులతో విశాలత లేదా విశాల బుద్ధి ద్వారా సేవ చేయించుకోలేకపోతున్నారని అనవచ్చు. మాస్టర్ సర్వశక్తివాన్ స్థితి అనేది తక్కువ ఏమీ కాదు. ఇది శ్రేష్ఠ స్థితి మరియు స్వయంగా పరమాత్మ ద్వారా లభించిన ఉన్నత బిరుదు. ఆ బిరుదు యొక్క నషాను ఎంత ఉంచుకుంటున్నారు. బిరుదు అనేది ఎన్ని కార్యాలను సఫలం చేయగలదు! ఇది పరమాత్మ ఇచ్చిన బిరుదు, కనుక దీనిలో ఎంత శక్తి సంతోషం నిండి ఉంటుంది ! కేవలం ఈ ఒక్క బిరుదు యొక్క స్థితిలో స్థితులై సర్వ శక్తులు సేవ కొరకు సదా హాజరుగా ఉన్నట్లు అనుభవం చేసుకుంటారు. మీ ఆజ్ఞ కొరకు వేచి చూస్తాయి. కనుక వరదానాన్ని వారసత్వాన్ని కార్య రూపంలో వినియోగించండి. మాస్టర్ సర్వశక్తివాన్ అనే స్వమానంలో ఉండే స్థితిలో లేకపోతే శక్తులను అదుపుచేయడానికి బదులు, బాబా ఈ శక్తులను ఇవ్వు, ఈ కార్యం చేయి బాబా, ఇలా అవ్వాలి, అలా అవ్వాలని కోర్కెలు కోరుతుంటారు. ఇలా కోర్కెలు కోరే వారు ఎప్పుడు రాజు అవ్వలేరు. ఎందుకంటే ఒక విషయం

Created by Universal Document Converter

పూర్తి అయితే ఇంకో విషయం ప్రారంభం అవుతుంది. అందువలనే యజమాని అయి, యోగ యుక్తులై, యుక్తా యుక్తి సేవను సేవాధారుల నుండి తీసుకుంటే, సదా ఆరోగ్యాన్ని స్వతహాగానే అనుభవం చేసుకుంటారు. దీనినే తనువు యొక్క శక్తి యొక్క ప్రాప్తి అని అంటారు.

అదే విధంగా మనసు యొక్క శక్తి అనగా శ్రేష్ఠ సంకల్పాల శక్తి, మాస్టర్ సర్వశక్తి వంతుల ప్రతి సంకల్పంలో ఎంత శక్తి ఉంటుంది. అంటే ఏ సమయంలో ఏది కావాలో అది చేయగలరు. మరియు చేయించగలరు. ఎందుకంటే వారి సంకల్పం సదా శుభంగా, శ్రేషంగా మరియు కళ్యాణకారిగా ఉంటుంది. శ్రేష్ఠ కళ్యాణి కారి సంకల్పం తప్పక సిద్ధిస్తుంది. మరియు మాస్టర్ సర్వ శక్తి వంతులు అయిన కారణంగా మనసు ఎప్పుడు యజమానిని మోసగించలేదు. దు:ఖాన్ని అనుభవం చేయించలేదు. మనసు ఏకాగ్రంగా అనగా ఒకే గమ్యంలో స్థితి అవుతుంది. భ్రమించదు. ఎక్కడ కావాలంటే అక్కడ, ఎప్పుడు కావాలంటే అప్పుడు, మనసును స్థిరం చేయగలరు. మనసు ఎప్పుడు ఉదాసీనం అవదు. ఎందుకంటే సేవాధారిగా, దాశిగా అవుతుంది. ఈ విధంగా మనసు యొక్క శక్తి ఈ అలౌకిక జీవితంలో వారసత్వం లేదా వరదాన రూపంలో ప్రాప్తించింది.

ఇదేవిధంగా మూడవది, ధనం యొక్క శక్తి అంటే జ్ఞాన ధన శక్తి, జ్ఞాన ధనం, స్థూల ధనం యొక్క ప్రాప్తిని స్వతహాగా చేయిస్తుంది. ఎక్కడ జ్ఞాన ధనం ఉంటుందో, అక్కడ ప్రకృతి స్వతహాగా దాసీ అవుతుంది. స్థూల ధనం అనేది ప్రకృతి యొక్క సాధనాల కొరకే కదా! జ్ఞాన ధనం ద్వారా ప్రకృతి యొక్క సర్వ సాధనాల స్వతహాగానే ప్రాప్తిస్తాయి. అందువలన జ్ఞాన ధనం అన్ని ధనాలకు రాజు. ఎక్కడ రాజు ఉంటారో, అక్కడ సర్వపదార్థాలు స్వతహాగానే ప్రాప్తిస్తాయి. శ్రమించాల్సిన అవసరం ఉండదు. ఒకవేళ ఏ అలౌకిక పదార్థాన్నైనా ప్రాప్తింప చేసుకోవడంలో శ్రమించ వలసి వస్తుంది అంటే, దానికి కారణం జ్ఞాన ధనం యొక్క లోటు. వాస్తవానికి జ్ఞాన ధనం కోటాను కోట్ల అధిపతిగా చేసేది. పరమార్థం వ్యవహారంలో స్వతహాగానే సిద్ధిని కలిగిస్తుంది. పరమాత్మని ధనం కలిగిన వారే పరమార్థిగా అవుతారు. సంకల్పం చేయాల్సిన అవసరం కూడా ఉండదు. సర్వ అవసరాలు స్వతహాగానే పూర్తి అవుతూ ఉంటాయి. ధన శక్తి ఎంత గొప్పదంటే ఈ జ్ఞాన ధనం అనేక జన్మలకు రాజులకు రాజుగా చేస్తుంది. ఈవిధంగా ధన శక్తి సహజంగా ప్రాపిస్తుంది.

ఇదేవిధంగా సంబంధం యొక్క శక్తి ప్రాప్తించాలనే శుభ కోరిక ఎందుకు ఉంటుందంటే సంబంధం ద్వారా స్నేహం మరియు సహయోగం ప్రాప్తిస్తాయి. ఈ అలౌకిక జీవితంలో సంబంధం యొక్క శక్తి డబల్ రూపంలో ప్రాప్తిస్తుంది. సంబంధం యొక్క శక్తి డబల్‌గా ఎలా ప్రాప్తిస్తుందో తెలుసా! 1. బాబా ద్వారా సర్వ సంబంధాలు. 2 దైవీ పరివారం యొక్క సంబంధం. అంటే డబల్ సంబంధాలు అయ్యాయి కదా! బాబాతో కూడా మరియు పరస్పరంలో కూడా సంబంధం ద్వారా సదా నిస్వార్థస్నేహం, అవినాశీ స్నేహం, మరియు అవినాశీ సహయోగం సదా ప్రాప్తిస్తూ ఉంటాయి. ఇలా సంబంధం యొక్క శక్తి కూడా ఉంటుంది కదా. మామూలుగా కూడా తండ్రి పిల్లలను, లేదా పిల్లలు తండ్రిని ఎందుకు కావాలనుకుంటారు? సహయోగం కొరకు కావాలనుకుంటారు. సమయానికి సహయోగం లభించాలని కోరుకుంటారు. ఈ విధంగా ఈ అలౌకిక జీవితంలో నాలుగు శక్తుల యొక్క ప్రాప్తి వరదాన రూపంలో లేదా వారసత్వ రూపంలో ప్రాప్తించాయి. నాలుగు శక్తులు ప్రాప్తించిన వారి స్థితి ప్రతి సమయము ఏ విధంగా ఉంటుంది. సదా మాస్టర్

Created by Universal Document Converter

సర్వశక్తి వంతులుగా ఉంటారు. ఈ స్థితి అనే ఆశనంపై సదా స్థితులై ఉన్నారా? దీనిని మరో విధంగా స్వరాజ్య అధికారి, లేదా రాజయోగి అంటారు. రాజుల యొక్క భండారం సదా నిండుగా ఉంటుంది. కనుక రాజయోగి అనగా సదా శక్తుల యొక్క భండారం నిండుగా ఉంటుంది. దీనినే శ్రేష్ఠ బ్రాహ్మణ అలౌకీ జీవితం అంటారు. సదా యజమాని అయి సర్వ శక్తులను కార్యంలోనికి ఉపయోగించండి. శక్తిని అనుసరించి అవడానికి బదులు, సదా శక్తిశాలిగా అవ్వండి. కోరికలు కోరే వారిగా కాదు. సదా రాజీగా ఉండేవారిగా అవ్వండి మంచిది.

మధువనం వచ్చే అవకాశం అందరికీ లభిస్తుంది కదా! ప్రాప్తించిన ఈ భాగ్యాన్ని సదా వెంట ఉంచుకోండి భాగ్య విధాతను తోడు పెట్టుకోవడం అంటే భాగ్యాన్ని తోడుపెట్టుకోవడం. మూడు జోన్లు నుండి వచ్చారు. వేర్వేరు స్థానాల నుండి వచ్చిన మూడు నదులు ఇక్కడ కలుసుకున్నాయి. దీనినే త్రివేణి సంగమం అంటారు. బాప్‌దాదా అయితే వరదాతగా అందరికి వరదానం ఇస్తున్నారు. కానీ ఆ వరదానాలను కార్యంలోనికి తీసుకురావడం అనేది ప్రతి ఒక్కరిపై ఉంది. మంచిది.

**నలువైపుల ఉన్న వారసత్వానికి, మరియు వరదానాలకు అధికారిగా అయ్యే ఆత్మలకు, మాస్టర్ సర్వశక్తివాన్ అయ్యే ఆత్మలకు, సంతుష్టత యొక్క అలను వ్యాపించే సంతుష్ట ఆత్మలకు, సదా పరమార్థం ద్వారా వ్యవహారంలో సిద్ధిని ప్రాప్తింప చేసుకునే మహాన్ ఆత్మలకు బాప్‌దాదా యొక్క స్నేహ మరియు శక్తి సంపన్న ప్రియస్మృతులు మరియు నమస్తే.**

## స్వ పరివర్తనకి ఆధారం - సత్యమైన మనస్సు యొక్క అనుభూతి ... 2-11-87

**కల్పవృక్షం యొక్క ప్రతి ఆకుని సంభాళించేవారు, దయాహృదయుడు అయిన బాప్‌దాదా తన పిల్లలతో అన్నారు -**

ఈరోజు విశ్వపరివర్తకుడు, విశ్వకళ్యాణకారి అయిన బాప్‌దాదా తన యొక్క స్నేహి, సహయోగి, విశ్వపరివర్తక పిల్లలను చూస్తున్నారు. ప్రతి ఒక్కరు స్వ పరివర్తన ద్వారా విశ్వ పరివర్తన చేసే సేవలో నిమగ్నమై ఉన్నారు. అందరి మనస్సులో ఈ విశ్వాన్ని పరివర్తన చేయవలసిందే అనే ఉత్సాహ ఉల్లాసాలు ఉన్నాయి. మరియు పరివర్తన కానున్నదే అనే నిశ్చయం కూడా ఉంది లేదా పరివర్తన అయ్యే ఉంది అని అంటున్నారు. కనుక కేవలం నిమిత్తంగా అయ్యి బాప్‌దాదా యొక్క సహయోగి, సహజయోగియై వర్తమానం మరియు భవిష్యత్తుని శ్రేష్టంగా తయారుచేసుకుంటున్నారు.

ఈరోజు బాప్‌దాదా నలువైపుల నిమిత్తమై ఉన్న విశ్వపరివర్తక పిల్లలను చూస్తూ విశేషంగా ఒక విషయాన్ని చూస్తున్నారు - అందరూ ఒకే కార్యానికి నిమిత్తులు, స్వ పరివర్తన మరియు విశ్వ పరివర్తన అని అందరి లక్ష్యం ఒక్కటే ఇలా స్వపరివర్తనకి, విశ్వ పరివర్తనకి నిమిత్తం అయినా కానీ నెంబరువారీగా ఎందుకు ఉంటున్నారు? కొంతమంది పిల్లలు స్వ పరివర్తన చాలా సహజంగా మరియు వేగంగా చేసుకుంటున్నారు కానీ మరికొంతమంది ఇప్పుడిప్పుడే పరివర్తనా సంకల్పం

Created by Universal Document Converter